క్లుప్తంగా

'గురుకుల' దరఖాస్తు గడువు పొడిగింపు

స్టేషన్‌ఘన్‌పూర్ : తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో ఐదో తరగతిలో ప్రవేశానికి దరఖాస్తు గడువును ఈనెల 20వ తేదీ వరకు పొడిగించినట్లు గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ కాళహస్తి ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత, ఆసక్తి ఉన్న విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ప్రస్తుత విద్యా సంవత్సరంలో 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు మాత్రమే అర్హులన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థుల తల్లిదండ్రుల ఆదాయం రూ.1.50లక్షలు, పట్టణ ప్రాంతాల వారికి రూ.2లక్షల లోపు ఉండాలన్నారు. ప్రవేశ పరీక్షకు దరఖాస్తు ఫీజు రూ.100 చెల్లించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, ఫిబ్రవరి 11న ప్రవేశపరీక్ష ఉంటుందని, పూర్తి వివరాల కోసం సమీపంలోని సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో సంప్రదించాలని ఆయన సూచించారు.

మంత్రిని కలిసిన నాయకులు



జఫర్‌గఢ్ : రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన సీతక్కను ములుగు జిల్లా క్యాంపు కార్యాలయంలో మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీతక్కను శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో మండల నాయకులు కలకోట అనిల్‌కుమార్, సింగపురం అశోక్, తీగారం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు జిట్టబోయిన గోపాల్, గోనే యాదగిరితో పాటు తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన టీఎన్జీఓస్ జిల్లా అధ్యక్షుడు



పాలకుర్తి టౌన్ : పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డితోపాటు హనుమాండ్ల ఝాన్సీరెడ్డిని శనివారం టీఎన్జీఓస్ జనగామ జిల్లా అధ్యక్షుడు ఖాజా షరీఫ్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకముగా కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పెండెల శ్రీనివాస్, ఎండీ హపీజ్, చింత రాంనర్సయ్య, సాంబారి నాగర్జున్, పాలకుర్తి తాలూకా అధ్యక్షులు చందర్, ఉపాధ్యక్షులు యుగేందర్ ,ఎలేందర్ పాల్గొన్నారు.

టై, బెల్టుల పంపిణీ



జఫర్‌గఢ్ : విద్యార్థుల అభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలని స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం ఇనుగాల ఇంద్రసేనారెడ్డి కోరారు. మండలంలోని తీగారం ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు టై, బెల్టులు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హెచ్ఎం శ్రీనివాస్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా సర్పంచ్ గోనె జైపాల్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న నిరుపేద విద్యార్థులకు స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం ఇంద్రసేనారెడ్డి ఉచితంగా టై, బెల్టులు అందజేయడం అభినందనీయమన్నారు. ఎస్ఎంసీ చైర్మన్ ఎల్మకంటి నాగరాజు, ఉపాధ్యాయులు మంగు జయప్రకాశ్, పిట్టల మహేందర్, రాధాలక్ష్మి, శ్యామల, నిర్మల, గాయత్రి, లలిత పాల్గొన్నారు.

ఆర్థికసాయం



స్టేషన్‌ఘన్‌పూర్ : మండలంలోని తాటికొండ గ్రామం 11వ వార్డులో మేకల కొమురయ్య, మూడో వార్డులో గుర్రపు రాజమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందారు. బాధిత కుటుంబాలను వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి శనివారం పరామర్శించారు. వారి మృతిపట్ల ప్రగాఢ సంతాపం తెలిపారు. తనవంతుగా బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.5వేలు చొప్పున ఇరువురి కుటుంబాలకు ఆర్థిక సాయం అందించారు. అదేవిధంగా గుర్రపు రాజమ్మ కుటుంబానికి వ్యవసాయ భూమి లేనందున వారికి 50 కిలోల బియ్యాన్ని అందిస్తానని తెలిపారు. ఉపసర్పంచ్ మారపాక రాములు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

బచ్చన్నపేటలో..

బచ్చన్నపేట : మండలంలోని సాల్వాపూర్ గ్రామంలో ఇటీవల మృతి చెందిన చెక్కిల్ల నాగయ్య కుటుంబానికి కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు బోయిన కొండస్వామి ఆర్థికసాయం అందజేశారు. శనివారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేలను అందించారు. ఐలయ్య, రాజు, కిష్టయ్య, రఘుపతి, సంతోష్, నర్సింహులు, చీర్ల రాజు పాల్గొన్నారు.

'ఆన్‌లైన్ వేగవంతం చేయాలి'



జఫర్‌గఢ్‌: దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదును పరిశీలిస్తున్న అధికారులు



చిల్పూరు: దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్న సిబ్బంది

బచ్చన్నపేట : ప్రజా పాలనలో స్వీకరించిన దరఖాస్తులు ఆన్‌లైన్‌లో నమోదు చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని మండల స్పెషలాఫీసర్లు ఇస్మాయిల్, బాలకృష్ణ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో, రచనా సమాఖ్య భవనంలో దరఖాస్తుల ఆన్‌లైన్ కార్యక్రమాన్ని పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మండలంలోని 26 గ్రామపంచాయతీల్లో దాదాపు 13,500 వరకు దరఖాస్తులు వచ్చినాయని అన్నారు. రెండు సెక్టార్‌లుగా విభజించి 13 గ్రామాల చొప్పున ఆన్‌లైన్ చేయిస్తున్నామని అన్నారు. ఈ నెల 17వ తేదీ వరకు ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తి కావాలని, కానీ సర్వర్ మొరయిస్తుండడంతో ఆన్‌లైన్ ఆలస్యం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విశాలాక్షి, ఎంపీడీఓ రఘు రామకృష్ణ, కార్యదర్శులు పలువురు పాల్గొన్నారు.

ముగిసిన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ

ప్రజా పాలనలో దరఖాస్తుల స్వీకరణ ముగిసినదని తహసీల్దార్ విశాలాక్షి, ఎంపీడీఓ రఘురామకృష్ణ అన్నారు. శనివారం వారు మండలంలోని 26 గ్రామ పంచాయతీలకు గానూ చెరో 13 జీపీలలో పర్యటించి పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమం ప్రారంభమైనప్పటి నుంచి ఆయా గ్రామాల్లో దరఖాస్తుల స్వీకరణకు సంబంధిత అధికారులను అందుబాటులో ఉంచామన్నారు. 25 చొప్పున దరఖాస్తులను కట్టలు కట్టి మండల కార్యాలయంలో అందించారని తెలిపారు. దరఖాస్తుల కొరత లేకుండా అందరికి సకాలంలో అందించామని, అన్ని దరఖాస్తులను ఆన్‌లైన్ చేస్తున్నామని ఇందుకు గానూ పంచాయతీ కార్యదర్శులు కష్టపడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీలు, ఆశ కార్యకర్తలు, జీపీ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియ

జఫర్‌గఢ్ : ప్రజా పాలన దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ కొనసాగుతోంది. శుక్రవారం నుంచి స్థానిక మండల పరిషత్, తహసీల్దార్ కార్యాలయంలో చేపడుతున్న నమోదు ప్రక్రియను తహసీల్దార్ అంజనేయులు, మండల ప్రత్యేక అధికారులు లక్ష్మీమనోహర్, శ్రీనివాసులు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని విజయవంతంగా చేపట్టడం జరిగిందన్నారు. కార్యక్రమంలో డీటీ హరిప్రసాద్, ఆర్ఐ అనిల్‌తో పాటు వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే పేదలకు మేలు

సంక్షేమ పథకాల ద్వారా పేదలకు మేలు చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అన్నెబోయిన భిక్షపతి తెలిపారు. రైతువేదికలో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుందన్నారు. ముఖ్యంగా ఆరు గ్యారంటీ పథకాల అమలును ప్రభుత్వం దశల వారిగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ యూత్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు తాటికాయల రాజేందర్, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నీలం రాజు, మండల నాయకులు రడపాక డానియల్, కుక్కల ఎల్లయ్య, మేర్గు ఎల్లగౌడ్, పరిశరాములు, కుక్కల మొగిళితో పాటు తదితరులు పాల్గొన్నారు.

విశేష స్పందన

తరిగొప్పుల : ప్రజా పాలనకు విశేష స్పందన లభించిందని సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు బీరెడ్డి జార్జ్‌రెడ్డి అన్నారు.శనివారం మండలంలోని మరియపురం గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమాన్ని మండల ప్రత్యేక అధికారి నర్సయ్య ఆధ్వర్యంలో చేపట్టారు. ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ ముగియడంతో అధికారులను సర్పంచ్ జార్జ్‌రెడ్డి శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ దేవేందర్‌రెడ్డి, ఎంపీఓ ఆగా మిస్బా అలాం, ఉపసర్పంచ్ చాట్ల జోసఫ్, పంచాయతీ కార్యదర్శి మహేందర్, మండల కోఆప్షన్ సభ్యురాలు ఏరువ ఇన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తిలో..

పాలకుర్తి టౌన్ : మండలంలో ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ గడువు ముగిసింది. శనివారం మండల కార్యాలయాల్లో దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని తహసీల్దార్ వెంకటేశం, ఎంపీడీఓ అశోక్ తెలిపారు. ఇప్పటి వరకు గ్రామాల్లో చేపట్టిన దరఖాస్తులను కార్యాలయాలకు తరలించారు.

చిల్పూరులో..

చిల్పూరు : మండలంలోని విద్యావనరుల కేంద్రంలో ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్ కార్యక్రమం చేపట్టినట్లు ప్రత్యేకాధికారి రమేశ్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దరఖాస్తుల ఆన్‌లైన్ కార్యక్రమంపై సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. సమావేశంలో ఎంపీడీఓ వేణుగోపాల్‌రెడ్డి, ఎంపీఓ మధుసూదన్, ఏపీఎం రమేష్‌కుమార్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ దూలమ్మ, పంచాయతీ కార్యదర్శులు బాపు నాయక్, హైమావతి, అజీజ్‌పాషా, విమల, కారోబార్ భాస్కర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



జఫర్‌గఢ్‌లో..



బచ్చన్నపేట: పరిశీలిస్తున్న ఇస్మాయిల్



పాలకుర్తిలో..

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

● ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎమ్మెల్యే

పాలకుర్తి : గ్రామీణ స్థాయిలో విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని నారబోయినగూడెంలో సేవాలాల్ సేన ఆధ్వర్యంతో నిర్వహిస్తున్న కబడ్డీ పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించారు. మట్టిలో మాణిక్యాలు గ్రామీణ ప్రాంతంలో ఉంటారని అన్నారు.స్నేహ పూర్వకంగా నిర్వహిస్తున్న ఈ క్రీడోత్సవాల్లో నియోజకవర్గం పరిధిలో క్రీడాకారులు పాల్గొనడం ఉంటుందని అన్నారు. అనంతరం క్రీడోత్సవాలను యశస్విని రెడ్డి ప్రారంభించారు. రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, మాజీ ఎంపీపీ గద్దం యాకస్వామి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు బైరు భార్గవ్, సేవాదళ్ రాష్ట్ర నాయకుడు ఆదినారాయణ, గ్రామస్థాయి నాయకులు, అన్నదాత రోంటాల వెంకట్‌రెడ్డి, గుగులోత్ యాకన్న, పాడిశెట్టి వెంకన్న, సోమేష్, రాజు, బానోతు శ్యాం, బానోతు మంగ్యా, ప్రవీణ్, నవీన్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

దేవరుప్పుల : క్షేత్రస్థాయిలో చాలీచాలని వేతనాలతో విధులు నిర్వర్తిస్తున్న పంచాయతీ కార్మికుల అపరిష్కృత సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బత్తిని వెంకన్న కోరారు. శనివారం మండల కేంద్రానికి వచ్చిన పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డికి జీపీ కార్మికుల హక్కుల సాధనకు తోడ్పాటు అందించాలని మండల అధ్యక్షుడు బస్వ రామచంద్రు ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు.

ప్రభుత్వ పారదర్శకత కోసమే ప్రజాపాలన

దేవరుప్పుల : ఆరు గ్యారంటీ పథకాల అమలు పారదర్శకత కోసమే కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ప్రక్రియ చేపట్టిందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని సింగరాజు పల్లి గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించిన ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణలో ముఖ్యఅతిథిగా ఆమె పాల్గొని మాట్లాడారు. అనంతరం మండలంలోని చింతబాయితండాలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీరెడ్డితో కలిసి ఇటీవల ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదంతో నిరాశ్రయులైన కునుసోత్ మధుకర్ కుటుంబాన్ని పరామర్శించి ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

సేవాలాల్ జయంతికి సెలవు ప్రకటించాలి

● ఎస్‌వీఎస్ జిల్లా కార్యదర్శి అనిల్ చౌహాన్

దేవరుప్పుల : ఫిబ్రవరి 15వ తేదీన గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని సేవాలాల్ విద్యార్థి సేన జిల్లా కార్యదర్శి లావుడ్యా అనిల్ చౌహాన్ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్‌వీఎస్ కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం గిరిజనులను విస్మరించిందని, ప్రభుత్వ మార్పులో గిరిజనుల పాత్ర కీలకంగా ఉందన్నారు. సమావేశంలో మండల నాయకులు శ్రీనివాస్, గణేష్, అఖి, సంధ్య, కళ్యాణి, మానస, పూజతో పాటు తదితరులు పాల్గొన్నారు.

రాములోరి అక్షింతల పంపిణీ



తరిగొప్పుల: అక్షింతలు పంపిణీ చేస్తున్న సభ్యులు



స్టేషన్‌ఘన్‌పూర్: నినాదాలు చేస్తున్న భక్తులు

తరిగొప్పుల : మండలకేంద్రంలో పాటు నర్సాపూర్, అంకుషాపూర్ గ్రామాల్లో అయోధ్య రామయ్య అక్షింతలను శనివారం ఇంటింటికి పంపిణీ చేశారు. స్థానిక కృష్ణా గీతాశ్రమం సభ్యుల ఆధ్వర్యంలో అయోధ్య రామయ్య అక్షింతలను ప్రత్యేక పూజలు చేశారు. సర్పంచ్ బెల్లపు రాజు, శ్రీనివాస్, రాంబ్రహ్మచారి నడిగొట్టు సతీష్, వినేష్ పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్ : పవిత్ర అయోధ్య శ్రీరామ జన్మభూమి పూజిత అక్షింతలు శనివారం ఘన్‌పూర్‌కు చేరుకున్నాయి. జై శ్రీరాం అంటూ నినాదాలు చేస్తూ గడపగడపకు అక్షింతలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గట్టు శోభ, బంగ్లా శ్రీను, అంబటి కిషన్‌రాజ్, సిమెంట్ వెంకన్న, పాలకుర్తి సోమశేఖర్, నరేష్, కిరణ్, సత్యనారాయణ, సరాబు అంజనేయులు, పులి రమేష్, గద్దం కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

బచ్చన్నపేట : మండల కేంద్రంలోని చెన్నకేశవ ఆలయంలో అక్షింతల పంపిణీ కార్యక్రమానికి శనివారం బీజేపీ నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ బళ్ల శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. మండలంలోని పోచన్నపేట, కొన్నె గ్రామాల్లో కూడా శ్రీరాముని అక్షింతలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో భక్తులు, నాయకులు పాల్గొన్నారు.

దేవరుప్పులలో..

దేవరుప్పుల : మండలంలోని పలు గ్రామాల్లో రాములోరి అక్షింతలను శనివారం పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో ఎంపీపీ బస్వ సావిత్రిమల్లేషం, సర్పంచ్ రెడ్డిరాజుల రమేష్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు దుబ్బ రాజశేఖర్ గౌడ్, వెంకటేశ్వశర్మ, బిట్ల కొండయ్య, వేణు, ఏల పాపయ్య, జక్కుల గంగరాజు, బెలిదె నర్సయ్య, పాము కొండయ్య, వెంకన్న, సోమన్న, సందీప్ గుప్తా, జనార్దన్‌రెడ్డి, రాజు, నాయకపు శ్రీనివాస్, ఉమ, రజిత, యాదమ్మ, ఉప్పలమ్మ, రేణుక తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి టౌన్ : పాలకుర్తి మండల కేంద్రం శనివారం శ్రీరామ మందిర క్షేత్ర ట్రస్టు ఆధ్వర్యంలో అయోధ్య పూజిత అక్షింతలు పంపిణీ చేశారు. అక్షింతలు రాని వారు సోమేశ్వర స్వామి ఆలయంలో అందుబాటులో ఉంటాయని ట్రస్టు సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు ఇమ్మడి దామోదర్, భాస్కర్, చిలుకమారి సోమేశ్వర్, గజ్జి సంతోష్, రాంరెడ్డి, కమ్మగాని మధు, శ్రీవాణి, మమత, బిజేపి నాయకులు కమ్మగాని శ్రీకాంత్, దుంపలి సంపత్, నిరజంన్ పాల్గొన్నారు.

జనగామ రూరల్ : పట్టణంలోని గుండ్లగడ్డ ఉమామహేశ్వర దేవాలయం నుంచి శనివారం ఇంటింటికి రాములోరి అంక్షితల పంపిణీ చేశారు. రాజేష్ భార్గవ, రమణ, పవన్, శ్రీకాంత్, ఆనంద్, రఘు, ప్రభాకర్, శ్రీనివాస్ భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పాఠశాలలో ప్రమాణాలు పెంపొందించాలి



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న జెడ్పీ సీఈఓ అనిల్ కుమార్ తదితరులు

బచ్చన్నపేట: విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదివేలా పాఠశాలలో ప్రమాణాలను పెంపొందిచాలని జెడ్పీ సీఈఓ అనిల్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు అంకుషావళీ అధ్యక్షతన శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పాఠశాలల్లో ఉపాధ్యాయుడి పాత్ర చాలా కీలకమని, ప్రతి విద్యార్థిని ఉత్తమంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉంటుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత యూనిఫారం, పుస్తకాలు, మధ్యాహ్న భోజనం, బ్రేక్ ఫాస్ట్ అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం టీపీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, ఎంపీడీఓ, నోడల్ ఆఫీసర్ డీవీఎల్ఎన్ మూర్తి, హెచ్ఎం నీలం వేణు, గుంటిపల్లి శ్రీనివాస్, దమ్ము నర్సింహ్మారెడ్డి, మహంకాళి యాదగిరి, కలీల్, పరేందర్, మహేందర్‌రెడ్డి, అంబదాస్, సత్తిరెడ్డి, భాస్కర్, పలువురు పాల్గొన్నారు.

మాదిగలకు ఎంపీ సీట్లు కేటాయించాలి

స్టేషన్‌ఘన్‌పూర్: రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఎస్సీ రిజర్వ్‌డ్ స్థానాల్లో మాదిగలకు ఎంపీ సీట్లను కేటాయించాలని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు పిడమర్తి రవి అన్నారు. వ్యక్తిగత పనులపై హనుమకొండకు వచ్చిన పిడమర్తి రవి ఘన్‌పూర్ జెడ్పీటీసీ, జనగామ జెడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి ఇంటికి వెళ్లారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ.. రాష్ట్రంలో మెజార్టీ ఓటర్లు కలిగి ఉన్న మాదిగ సామాజిక వర్గానికి ప్రాధాన్యత కల్పించాలని కోరుతూ త్వరలో సీఎం రేవంత్‌రెడ్డిని కలువనున్నట్లు తెలిపారు. మాదిగలు ఐక్యంగా ఉండి పార్లమెంట్ ఎన్నికల్లో మాదిగల అస్థిత్వాన్ని చాటేలా మన అభ్యర్థులను గెలిపించుకోవాలని సూచించారు. మాజీ జెడ్పీటీసీ గుర్రం యాదగిరి, తీగల మహేందర్, అనంతపురం కమలేష్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ఉద్యోగికి విరమణ సహజం

చిల్పూరు : ఉద్యోగికి విరమణ సహజమని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కొల్ల మహిపాల్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం హెచ్ఎం వెలుదండి లీల స్వచ్ఛంద పదవీ విరమణ వీడ్కోలు సమావేశం ఇన్‌చార్జ్ హెచ్ఎం దాసి శ్రవణ్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో వెంకటనారాయణ, మాధవరెడ్డి, ఉపాధ్యాయులు, హెచ్ఎంలు, ఎస్ఎంసీ చైర్మన్లు పాల్గొన్నారు.

పార్టీ పటిష్టతకు పునఃరంకితమవుదాం

దేవరుప్పుల: త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పూర్వ పటిష్టతకు అందరం పునఃరంకితం అవుదామని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయా గ్రామాల కాంగ్రెస్ శ్రేణులతో జరిగిన ఎన్నికల ప్రకియ, తదుపరి చర్యలపై సమీక్షించారు. పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి, ధర్మారెడ్డి, నల్ల సత్యనారాయణ, పరీదుల భాస్కర్, దామెర అనిల్, సర్పంచ్‌లు రమేష్, వీరేష్, అనుబంధ సంఘాల మండల అధ్యక్షులు గణేష్, సజ్జన్, నరేష్, ప్రకాష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

మండల సర్వసభ్య సమావేశం వాయిదా



నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు

జఫర్‌గఢ్ : మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశాన్ని శనివారం నిర్వహించారు. తొలుత జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి మృతి పట్ల మండల సభలో మౌనం పాటించి సంతాపం తెలిపారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సంపత్‌రెడ్డి మృతికి సంతాప సూచకంగా మండల సర్వసభ్య సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు ఎంపీపీ ఎంపీపీ రడపాక సుదర్శన్ ప్రకటించారు. ఎంపీడీఓ శ్రీధర్‌స్వామి, తహసీల్దార్ అంజనేయులు, సింగిల్ విండో చైర్మన్ తీగల కర్ణాకర్‌రావు, వైస్ చైర్మన్ కొడారి కనకయ్యతో పాటు జెడ్పీటీసీ సభ్యురాలు ఇల్లందుల బేబి శ్రీనివాస్, వివిధ గ్రామాలకు చెందిన ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.

గుండెపోటుతో రేషన్‌డీలర్ మృతి



అంజయ్య(ఫైల్)

లింగాలఘణపురం : మండలంలోని బండ్లగూడెం గ్రామ రేషన్ డీలర్ మద్దెల అంజయ్య (60) శనివారం గుండెపోటుతో మృతి చెందాడు. ఉదయం ఎంతో సంతోషంగా అందరితో కలిసి మాట్లాడిన అంజయ్య ఒక్కసారిగా గుండెనొప్పి అని చెప్పి కుప్పకూలి పోయాడు. వెంటనే జనగామ ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు.

సృజనాత్మకతను వెలికి తీయాలి

బచ్చన్నపేట : విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయాలని అందుకు పలు అంశాల పట్ల వారికి ఆసక్తి, అవగాహన కల్పించాలని మండలంలోని పడమటికేశ్వాపూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రజితజ్యోతి అన్నారు. శనివారం పాఠశాలలో కలర్స్ గ్రీన్ డేను ఘనంగా నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి శనివారం పాఠశాలలో విద్యార్థులకు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కర్ణాకర్, శ్రీదేవి, శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్లేట్ల పంపిణీ

పాలకుర్తి టౌన్ : మండలంలోని విస్నూరులో గల ఇంగ్లిషు మీడియం పాఠశాల విద్యార్థులకు జనగామ గణేష్ ప్లేట్లు పంపిణీ చేశారు. శనివారం గణేష్ తాత సోమయ్య స్మారకార్థం ప్లేట్లు పంపిణీ చేశారు.

'అనుమతి ఇవ్వకపోవడం సరికాదు'

జనగామ రూరల్: నాగార్జున యూనివర్సిటీలో మాదిగ విద్యార్థుల జాతీయ మహాసభకు అనుమతి ఇవ్వకపోవడం సరికాదని విద్యార్థులపై కక్షపూరిత చర్యలు మానుకోవాలని ఎమ్మెస్ఫ్ జిల్లా అధ్యక్షుడు గద్దెల కిశోర్ అన్నారు. శనివారం కలెక్టరేట్ ఏఓకు వినతిపత్రం అందజేసిన అనంతరం మాట్లాడారు. కార్యక్రమంలో రవీందర్, సుధాకర్, శ్రీనివాస్, నవీన్, రవి, సోమరాజు, సాయి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక

జనగామ రూరల్ : మండలంలోని వడ్లకొండ గ్రీన్‌వుడ్ పాఠశాలకు చెందిన నామాల రాంప్రసాద్ అండర్-14 విభాగంలో కబడ్డీ పోటీలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయ్యాడని శనివారం ప్రిన్సిపాల్ సల్లావుద్దిన్ తెలిపారు. ఈ సందర్భంగా పీఈటీ సురేందర్‌ను, విద్యార్థిని అభినందించారు.

అవగాహన

జనగామ రూరల్ : భయం అనే అపోహ విడితే విద్యార్థులు పరీక్షల్లో విజయం సాధిస్తారని సాధిక్ అలీ ఫౌండేషన్ చైర్మన్ న్యాయవాది సాధిక్ అలీ అన్నారు. శనివారం పట్టణంలోని మైనార్టీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో పరీక్షల్లో భయం వీడడం ఎలా అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అనిల్‌బాబు, అశోక్, మధు, సుమన్, సోమేశ్వరాచారి, తదితరులు పాల్గొన్నారు.

నివాళి


కొడకండ్ల : మండల కేంద్రానికి చెందిన అనంతోజు చలమయ్య మరణం కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని మాజీ జెడ్పీటీసీ నెమరుగొమ్ముల ప్రవీణ్‌రావు అన్నారు. శనివారం చలమయ్య మృతదేహానికి పార్టీ మండల అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు.

పరామర్శ



స్టేషన్‌ఘన్‌పూర్ : మండలంలోని తాటికొండకు చెందిన కడియం యువసేన సోషల్ మీడియా ఇన్‌చార్జ్ మేకల శ్రీకాంత్ తండ్రి కొమురయ్య అనారోగ్యంతో మృతిచెందాడు. ఈ విషయం తెలుసుకున్న కడియం ఫౌండేషన్ చైర్ పర్సన్ డాక్టర్ కడియం కావ్య, డాక్టర్ నజీర్ దంపతులు శనివారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. కొమురయ్య మృతదేహంపై పూలమాల వేసి ప్రగాఢ సంతాపం తెలిపారు. అదేగ్రామానికి చెందిన గుర్రపు రాజమ్మ అనారోగ్యంతో మృతిచెందగా మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి సంతాపం తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు రాపోలు మధుసూదన్‌రెడ్డి, శ్రీను, నాగరాజు ఉన్నారు.

గడ్డి విత్తనాల పంపిణీ



తరిగొప్పుల : గడ్డి విత్తనాలు సాగు చేసుకోవడం వల్ల వచ్చే పశుగ్రాసాన్ని పాడిగేదెలకు మేతగా ఉపయోగించి పాల ఉత్పత్తిని పెంపొందించుకొని రైతులు ఆర్థికంగా ఎదగాలని లోడీ సాంఘీక సేవా సంస్థ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బాలశౌరి అన్నారు. మానోస్ యూనిదాస్ సహకారంతో సంస్థ డైరెక్టర్ సింగారెడ్డి ఇన్నారెడ్డి ఆదేశానుసారం శనివారం మండలంలోని మాన్‌సింగ్‌తండా, భోజ్యాతండా, చింతలతండా, బొంతగట్టు నాగారంలోని రైతులకు గడ్డి విత్తనాలు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాలశౌరి మాట్లాడుతూ.. రైతులు వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమను అలవాటు చేసుకొని పశుగ్రాసం కోసం గడ్డి విత్తనాలు సాగుచేసుకోవాలని సూచించారు. పచ్చిగడ్డి పశువులకు మేతగా వేయడం వల్ల పాల దిగుబడి పెరిగి లాభాలు పొందవచ్చన్నారు. మండల కోఆర్డినేటర్ కోడం సత్యనారాయణ, సిబ్బంది కనకం రవీందర్, భూక్య బిచ్చ, తిరుమల, రమేష్ ,రైతులు సక్కుబాయి, శంకర్, తదితరులు పాల్గొన్నారు.